# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 71 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 02 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 71 02-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## మద్యం కుంభకోణంలో దర్యాప్తు ముమ్మరం

- పోలీసుల అదుపులో రాజ్ కెసిరెడ్డి పీఏ

**విజయవాడ:** ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డితోపాటు మరో ఇద్దరిని ఇప్పటికే అరెస్టు చేశారు. వారంతా ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన కీలక సమాచారం ఆయన వద్ద ఉందని భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా పోలీసుల ఎదుట హాజరుకాకుండా దిలీప్ తప్పించుకొని తిరుగుతున్నాడు. గురువారం దుబాయ్‌కి పారిపోయేందుకు చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఫోన్ లొకేషన్ ద్వారా అతడి కదలికలపై నిఘా పెట్టిన సిట్ బృందం.. చెన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించి అక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ సాయంత్రం విజయవాడకు తీసుకొచ్చే అవకాశం ఉంది. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డిని సీఐడీ కస్టడీకి అప్పగించేందుకు విజయవాడ కోర్టు అనుమతిచ్చింది. రేపటి నుంచి వారం రోజుల పాటు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అతడిని విచారించేందుకు అంగీకరించింది. ఈ కేసులో కీలకంగా ఉన్న కసిరెడ్డిని విచారించేందుకు 10 రోజుల కస్టడీకి అప్పగించాలని సీఐడీ పిటిషన్ దాఖలు చేయగా.. వారం రోజులకు న్యాయస్థానం అనుమతిచ్చింది.



- ప్రధాని మోడీ అమరావతి టూర్..

## 5 లక్షల మంది, 6600 బస్సులు!

### ఏపీ రాజధాని అమరావతి రీ స్టార్ట్ కార్యక్రమం

- ప్రధాని నరేంద్ర మోడీ ఏపీ టూర్ గంటా 25 నిమిషాలు
- సభకు 6600 బస్సులు ఏర్పాటు
- కిచిడి, చట్నీతో పాటు ఒక ఆరెంజ్ పండు

ఏపీ రాజధాని అమరావతి రీ స్టార్ట్ కార్యక్రమం రేపు జరగనుంది. ప్రధాని నరేంద్ర మోడీ ఏపీ టూర్ గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోడీ చేతుల మీద జరగనున్నాయి. అమరావతి పునఃనిర్మాణ పనులు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు.

# అమరావతి రీ లాంచ్‌కు అంతా సిద్ధం..

**అమరావతి మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు రాజధాని అమరావతి రీలాంచ్‌కు అంతా సిద్ధమైంది. అమరావతిలో పునఃనిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. రేపటి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను అత్యంత ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసింది. దీన్ని రాష్ట్ర అభివృద్ధికి మలుపు తిప్పే ఘట్టంగా ప్రభుత్వం భావిస్తోంది.సభకు 6600 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బస్సులో 120 ఆహార పొట్లాలు,100 అరటి పండ్లు, 120 నీటి సీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు రేపు మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది. సభకు ఎలాంటి వాటర్ బాటిళ్లు తీసుకు రాకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

కిచిడి, చట్నీతో పాటు ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గ మధ్యలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా

- తరువాయి 2లో..

## పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు



**నెల్లూరు మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఈ రోజు 1వ తేదీ సందర్భంగా ఏపీ వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 'పేదల సేవలో పింఛన్ పంపిణీ' అనే కార్యక్రమంలో పాల్గొని, సామాజిక సంక్షేమం పట్ల తన కట్టుబాటును మరోసారి చాటారు. చంద్రబాబు నెల్లూరుపాలెంలోని ఎస్టీ కాలనీలో నివసిస్తున్న అంకోజి కుటుంబాన్ని వ్యక్తిగతంగా సందర్శించారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతు మహిళ అయిన చలంచర్ల సుస్మితకు వితంతు పెన్షన్‌ను అందజేశారు. పింఛన్ అందజేయడమే కాకుండా, ఆ కుటుంబానికి సహాయం చేయడానికి అనేక హామీలను ప్రకటించారు.

**సుస్మితకు ఉద్యోగ అవకాశాల హామీ**

సుస్మిత టీటీసీ పూర్తి చేసినట్టు తెలుసుకున్న చంద్రబాబు, ఆమెను రాష్ట్ర ప్రభుత్వ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగం పొందేందుకు

- తరువాయి 2లో..

## అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం..

- ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం
- కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య
- అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు



**అమరావతి మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన

- మిగతా 2లో..



## రాష్ట్రంలో 'రాక్షస పాలన' సాగుతోంది

### కార్యకర్తలకు 'జగన్ 2.0'లో పెద్దపీట వేస్తానని భరోసా

**తాడేపల్లి, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది రాక్షస పాలన అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో

- తరువాయి 2లో..



## ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరం

### పవన్ కల్యాణ్

**మంగళగిరి, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు.
జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల

- తరువాయి 2లో..

### ఆంధ్రలో పిడుగులతో

## వానలు పడొచ్చు

**అమరావతి మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఆంధ్రప్రదేశ్‌లో రానున్న నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు మరియు కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఎండల తీవ్రత కూడా అధికంగా ఉంటుందని, వేసవిలో వాతావరణంలో అస్థిరతలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.
గురువారం (మే 1) మరియు శుక్రవారం (మే 2) రోజుల్లో ఉష్ణోగ్రతలు 40ీ%జ% నుంచి 42ీ%జ% మధ్యగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నంద్యాల, కర్నూలు, చిత్తూరు, తిరుపతి వంటి రాయలసీమ జిల్లాల్లో వేడి తీవ్రత మరింత అధికంగా ఉండనుందని వెల్లడించింది. ఇదే సమయంలో వానల సమయం లేకపోయినా,



వడదెబ్బల ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఉపరితల ఆవర్తన ప్రభావం.. పిడుగులతో కూడిన వర్షాలు ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండటంతో వాతావరణం అస్థిరంగా మారే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్

- తరువాయి 2లో..

# పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు



చోడవరం మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వృధాప్య పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం చోడవరంలో ఎడ్లవీధి లో చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అర్హత కలిగిన వారికి పంపిణి చేపట్టారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ నారాయణరావు, గునూరు మల్లునాయుడు, గునురూ పెదబాబు గారు, దేవరపల్లి వెంకట అప్పారావు ,సకురు కోటేశ్వరరావు, పప్పు శ్రీను, గునూరు పెద అచ్చిబాబు, ఎలుక మల్లిబాబు,గౌరిలి సుధాకర్,ఈర్లె శ్రీను,గండి నాయుడు, ఇతర పెద్దలూ అందరూ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మేడే వేడుకలు



విశాఖపట్నంమే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మండలంలోని బంగారుమెట్టలో ఉన్న కోనెం చెరువులో ఉపాధి కార్మికుల సమక్షంలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.మండల కార్యదర్శి పి సాంబశివరావు జెండా ఆవిష్కరించారు.

కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను రద్దు చేయాలని,దఉపాధి కార్మికులకు రోజుకి రూ.600 వేతనం ఇవ్వాలని, 200 రోజులు పని దినాలుగా కల్పించాలని డిమాండ్ చేశారు.రాజాంలో దివంగత సిఎఫ్టియుఐ జాతీయ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ నాగులపల్లి సత్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.విద్యుత్, భవననిర్మాణ,కళాశీల కార్మికులు మేడే వేడుకలు నిర్వహించారు.

# పవన్ కళ్యాణ్‌ని కలిసిన దివ్యాంగుడు




విశాఖపట్నంమే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మండలంలోని పొట్టిదొరపాలెంకు చెందిన కొల్లిమల్ల పెంటారావు ఎట్టకేలకు పవన్ కళ్యాణ్‌ని కలిశాడు.పుట్టుకతో మూగవాడైన పెంటారావు పవన్ కళ్యాణ్‌కి వీరాభిమాని. పవన్ గెలిచి డిప్యూటీ సీఎం కావడంతో సైకిల్‌పై భారతదేశ యాత్ర చేశాడు. అయోధ్య,కాశీ, హరిద్వార్, రుషికేష్, కేదార్నాథ్, బద్రీనాథ్‌కు సైకిల్‌పై వెళ్లి వచ్చాడు.పవన్ కళ్యాణ్ ని ఒక్కసారైనా కనీసం కలవాలని పెంటారావు ఆశపడ్డాడు. ఈ నేపథ్యంలో పొట్టిదొరపాలెం నుంచి సైకిల్‌పై మంగళగిరి వెళ్లి బుధవారం పవన్ కళ్యాణ్‌ని కలిశాడు.ఈ సందర్భంగా పొట్టిదొరపాలెంలోని స్వయంభూ నాగలింగేశ్వర స్వామి ఆలయంకి రోడ్డు మార్గం వేయాలని పవన్ కళ్యాణ్ కి విజ్ఞప్తి చేశారు. ఆలయ విశిష్టతను ఫోన్లో చూపించారు.పెంటారావుకి మాటలు రాకపోవడంతో పొట్టి దొరపాలెంలోని వారి స్నేహితుడు విఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వడ్డీ సత్యారావుతో పవన్ కళ్యాణ్ తో ఫోన్లో మాట్లాడించారు.పవన్ కళ్యాణ్ కోసం పెంటారావు చేసిన కార్యక్రమాలను సత్యారావు వివరించారు.ఈ సందర్భంగా పెంటారావుకి ఉపాధి కల్పిస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# లేబర్ కోడ్స్ రద్దు కోసం సంఘటితంగా పోరాడుదాం : సీఐటీయూ

నర్సీపట్నం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జీ.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను సిఐటియు అద్వర్యంలో గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లి, పాత మున్సిపల్ కార్యాలయం, శివపురం, కృష్ణాబజార్, బలిఘట్టం, కళాసి కాలనీ, జిసిసి బంకు, ఆటో స్టేండ్, ఇందిరా మార్కెట్ సెంటర్లులో సిఐటియు పతాకావిష్కరణలు జరిగాయి.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్య ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ 1886లో అమెరికా చికాగో నగరంలో జరిగిన 8గంటల పనిదినం కొరకు జరిగిన పోరాటంలో 8మంది ప్రాణాత్యాగం చేసారని, ఆ పోరాటంలో జరిగిన రక్తతరపణే ఈ ఎర్రజెండా నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా కష్టజీవులందరూ ఈ మేడే జరుపుకుంటారని చెప్పారు. ఈ మేడే స్ఫూర్తితో నేడు కార్మిక వర్గం ఎదుర్కోంటున్న సమస్యలు పరిస్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. స్వాతంత్రం పూర్వం పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను బిజేపి ప్రభుత్వం యూజమాన్యంకు మేలు చేసేందుకు నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందన్నారు. దీంతో కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కనీస వేతనం హక్కు సమ్మె హక్కులు, తదితర చట్టాలు రద్దుకాబోతాయనాన్రు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చట్టం రద్దు అవుతుందని, కావున కార్మికలు మేడే స్ఫూర్తితో పోరాడాలన్నారు. మరోవైపు నిత్యవసర ధరలు, కరెంటు, పన్నులు విపరీతంగా పెంచుతున్నారని, కార్మికలుకు ఉద్యోగ భద్రత లేదని, స్కీమ్స్‌లు, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు దోపిడికి గురవుతున్నారన్నారు. ఈ సమస్యల పరిష్కరించకపోగా కార్మికుల్లో కుల మతాలను రెచ్చగోట్టి పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదబడ్డేపల్లి, నర్సీపట్నం మున్సిపల్ కార్మికలు, ముఠా, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, కాపీ, అంగన్‌వాడీ, మిడ్డేమీల్, ఆశా తదితర కార్మికులో పాటు సిఐటియూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, కెవి.సూర్యప్రబ, ఎల్ గౌరి, కే.రామకృష్ణ, రుత్తల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ నవ ధాన్యల సాగు

విశాఖపట్నంమే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



చోడవరంమండలం నర్శపురం గ్రామం లో సర్పంచ్ ఆధ్వర్యంలోతొమ్మిది రకాల జాతులు 30 రకాల విత్తనాలతో పి యమ్ డి ఎస్ కిట్స్ తయారు చేయించుట జరిగింది. తొలకరి వర్షాలకు ముందుగా ఈ పియమ్డిఎస్ విత్తనాలు రైతుల తమ పొలంలో వేసుకోవాలని తెలియచేయడం జరిగింది.

ఇలా వేయడం వల్ల ఉపయోగాలు1. ఈ పద్ధతి 365 రోజులు భూమిని కప్ప బడి ఉంచే నిరంతరాయ సాగు పద్ధతి శ్రీకారం చుడుతుంది2. వివిధ పంటలు వేర్లు భూములో ఆశ్రమం కల్పించి పంటలకు ఉపయోగపడే సంతతుని అభివృద్ధి పరుస్తాయి. తద్వారా ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ మరియు స్థూల పోషకాలు అందుబాటులోకి తీసుకువచ్చి మొక్కల వేరు వ్యవస్థ గ్రహించేటట్టు చేస్తాయి.3. నవధాన్య పంటలు పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేతగా ఉపయోగపడతాయి4. నేల గుల్లబారి వానపాములు అభివృద్ధి చెందుతాయి5. నేలలో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది6. పలు పంటలు సాగువలన అదనపు ఆదాయం కలుగుతుంది7. నేల కోతకు గురి కాదు

8. జీవవైవిద్యం పెరుగుతుంది9. నేలలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుంది10. ప్రధాన పంటలో రసాయన క ఎరువులు వినియోగం తగ్గుతుంది

11. ప్రధాన పంటలో కలుపు తగ్గుతుంది

12. ప్రధాన పంటలో తెగుళ్లు తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది13. ప్రధాన పంటలో దిగుబడి పెరుగుతాయి14.ప్రధాన పంట వాతావరణ వైపరీత్యాలకు తట్టుకుని సామర్థ్యం పెరుగుతుంది ఈవిధం టనవధాన్యాలు ఊ వేయడం వలన భూమికి,, పంటకు ఈ విధంగా ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమం లో హాజరైనవారు సర్పంచ్ దొడ్డి అప్పారావు, ఎంపిటిసి బుద్ధా సింహాచలం నాయుడు ఎన్ ఎఫ్ ఏ నాగమణి డివిజన్ ఇంచార్జ్నాయుడు బాబు, మోడల్ మేకర్ కె శ్రీనివాసరావు.చోడవరం మండల ఏపీ సి ఎన్ ఎఫ్ స్టాఫ్, గణేష్, శ్రీనివాస్, మహేశ్వరీ, భాగ్య, లక్ష్మి స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మిక వర్గ దీక్షా దినం 139వ మేడే వర్ధిల్లాలి

**ఏఐఎఫ్‌టియు (న్యూ), రైతు కూలీ సంఘం (ఆం.ప్ర.)**

**కార్మిక, రైతు కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.**

**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**

చోడవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ప్రపంచ వ్యాప్తంగా కష్టజీవుల, పీడిత ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కుల పోరాట దీక్ష దినం మేడే జెండాను బానయ్య కోనేరులోని రైతు కూలీ సంఘం ఆఫీసు వద్ద అలాగే గోవాడ మహిళ భవన నిర్మాణ కార్మికుల సంఘం బిల్డింగ్ వద్ద జెండాలను ఆవిష్కరించడం జరిగింది.ఏఐఎఫ్టియు(న్యూ) జిల్లా నాయకులు అయితిరెడ్డి అప్పలనాయుడు, రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కిల్లి దేవుళ్ళు, స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు ఓ. లక్ష్మీ కుమారి గారు జండా ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కులు లేకుండా చేయడం, కార్మికులకి ఇప్పటి వరకు ఉన్నటువంటి పెన్షన్ మిగతా హక్కును కూడా హరించేసేటువంటి దుర్మార్గ చట్టాలు తీసుకొస్తుంది. కాబట్టి ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, అలాగే కార్మికులకు సరైన భద్రత ప్రమాణాలు లేకుండా తక్కువ వేతనాలతో కార్మికుల శ్రమను కార్పొరేటు, ప్రైవేటు కంపెనీలు దోచుకుంటున్నాయి. ఈ దోపిడీని ఆపాలని, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కుల,మత, ప్రాంతీయ ఉన్మాదాల తో రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఎర్రజెండా స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలిపిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్. వై.ఎస్ రాష్ట్ర నాయకులు నందారపు భాస్కరరావు,ఏ లక్ష్మి కె.కన్నయ్యమ్మ,%=%. దుర్గ తదితరులు పాల్గొన్నారు.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
శుక్రవారం 02 మే 2025

## షర్మిల ను గృహనిర్బంధం చేయడం అమానుషం.

### -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఈశ్వరరావు.



**రావులపాలెం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటన చెయ్యడానికి వెళుతున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను గృహ నిర్బంధం చేయడం పట్ల కొత్తపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యం లో ఎవరైనా, ఎక్కడకైనా వెళ్లే హక్కు ఉందన్నారు. దుర్మార్గంగా పోలీసులు మహిళ అని చూడకుండా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను బలవంతం గా గెంటడం పట్ల తీవ్రంగా నిరసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. షర్మిల కు ఏదైనా హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని డా. రౌతు ఈశ్వరరావు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేతలను అణగ తొక్కలని ప్రభుత్వం చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంధ్రి శేషగిరిరావు, గిరి, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోండి.

### -మంత్రి అచ్చెన్నను కోరిన ఎమ్మెల్యే బండారు.

**రావులపాలెం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లలో ఇచ్చిన లక్ష్యాలను సడలించి లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవసాయ శాఖ మంత్రి, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ను విజయవాడ లోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కలసి కోరారు. ఇటీవల రైతులు ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు సత్యానందరావు కృషి చేస్తున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలంలో 8,998 ఎకరాల్లో, రావులపాలెం మండలం 4728 ఎకరాల్లో, కొత్తపేట మండలంలో 6812 ఎకరాల్లో, ఆత్రేయపురం 4494 ఎకరాల్లో ధాన్యం పంట విస్తీర్ణం ఉందని తెలిపారు. 95 వేల 568 మెట్రిక్ టన్నుల దిగుబడి ఉందని వివరించారు. ఇందులో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం 30 వేల 625 మెట్రిక్ టన్నులు ఇచ్చారని మంత్రికి వివరించారు. ఈ లక్ష్యాలను పెంచి మరో 40 వేల 138 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు మంత్రి అచ్చెన్నాయుడును కోరారు. అలాగే సివిల్ సప్లై ఎండీ మనజీర్ జిలానీ సమూన్ ను కూడా కోరడం జరిగిందని తెలిపారు.

## మేడే కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితా బత్తులఆనందరావు




**అమలాపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం బస్టాండ్ సమీపంలో కలశం సెంటర్ వద్ద ఆటో యూనియన్ వారు ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితా బత్తుల ఆనందరావు గారు.

# కోనసీమ తిరుమలకు విరాళాల వెల్లువ.

### -46 గ్రాముల బంగారం, కేజిన్నర వెండి పళ్లెం అందజేసిన దాతలు.







**ఆత్రేయపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమల, వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పలువురు భక్తులు నగదు, బంగారు, వెండి ఆభరణాలు రూపంలో సమర్పించారు. విశాఖపట్నానికి చెందిన శ్రీ వెంకట కృష్ణ అన్నమాచార్యులు సంస్థ సభ్యులు 46 గ్రాముల బంగారు మంగళ సూత్రాలు, ఒక కేజీన్నర వెండి పళ్లెం శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, స్వామి వారికి సమర్పించారు. అలాగే ఒక భక్తురాలు స్వామి వారికి నిలువుదోపిడీ సమర్పించుకొన్నారు. సీతానగరం మండలం వెదుళ్లపల్లికి చెందిన కొత్తపల్లి దొరబాబు, సుధారాణి దంపతులు, రమేష్ చంద్ర కుటుంబ సభ్యులు ఆలయం వద్ద చేపట్టిన వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి 100700/- రూపాయలు విరాళాలు అందజేశారు. దాతలకు ఆలయ కార్యనిర్వాహణదికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రదరరావు ఆధ్వర్యంలో వారికి దేవస్థానం అర్చకులు స్వామివారి దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేసి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## మేడే కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితా బత్తుల ఆనందరావు రావు



**అమలాపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణం టాక్సీ స్టాండ్ వద్ద టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితా బత్తుల ఆనందరావు రావు గారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గారు

## కొమరగిరిపట్నం గ్రామంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ



**కొమరగిరిపట్నం మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గ్రామంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గారు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు గారు, బొర్రా ఈశ్వరరావు గారు, మంథా ఫణి గారు మరియు తదితరులు

# అమలాపురం నుంచి విజయవాడకు ఇంద్ర ఏ.సి సర్వీసు ప్రారంభం



**అమలాపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ జిల్లా ప్రయాణికుల సౌకర్యార్థం అమలాపురం డిపో నుంచి విజయవాడ 3- స్టాప్ బైపాస్ నూతన ఇంద్ర ఏ.సి సర్వీసు ప్రారంభించారు. అమలాపురం నుండి నడిపూడి, ముక్కామల మీదుగా కొత్తపేట, రావులపాలెం, తణుకు బైపాస్ 3 పరిమిత స్టేజిలతో ప్రయాణ సమయం తగ్గించి నూతనంగా ఇంద్ర సర్వీసును ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఈ నూతన సర్వీసును గురువారం నాడు అమలాపురం బస్ డిపో ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లా ప్రజారవాణాధికారి రాఘవ కుమార్ మాట్లాడుతూ ఈ సర్వీసు అమలాపురంలో ఉ 5:30 గంటలకు బయలుదేరి 9.30 గంటలకు విజయవాడ చేరుతుందని, తిరిగి విజయవాడలో సాయంత్రం 5:15 గంటలకు బయలుదేరి అమలాపురం రాత్రి 9.15 గంటలకు చేరునని తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థులకు ఈ సర్వీస్ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ 3 స్టాప్ సర్వీస్ కు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం 2511 %ఆ% 2602 సర్వీసు నెంబర్లతో ఆన్లైన్లో అందుబాటులో ఉంచామని, ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అమలాపురం డిపో సిబ్బంది పాల్గొన్నారు.





## కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లా టీడీపీ కార్యాలయములో మేడే ఉత్సవాలు



**కాకినాడ మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాజరయ్యారు.కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొండబాబు , పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్మికుల జెండాను ఆవిష్కరించారు. కార్మికులతో కలిసి మేడే వేడుకలను జరుపుకున్నారు. కార్మికులకు స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వృత్తుల్లో భవన నిర్మాణ వృత్తి అత్యంత విలువైనదని, ఎంత ధనికుడైన నివసించాలంటే ఇంటిని కార్మికుడే కట్టివ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్మికులందరూ గ్రూపుగా ఏర్పడి ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రమాదాల సమయంలో ఆ ఇన్సూరెన్స్ కుటుంబానికి అండగా నిలుస్తుందని వివరించారు."నేను కూడా ఒక కార్మికుడినే. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నేను ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాను. కాబట్టి కార్మికుల కష్టం నాకు తెలుసు," అని కొండబాబు భావోద్వేగంగా చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు. కాకినాడ నగరంలో కార్మికులకు అన్ని విధాలుగా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లెపూడి వీరు, తుమ్మల రమేష్, చింతలపూడి రవి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే పై అనపర్తి ఎమ్మెల్యే విమర్శలు


### -వైసీపీ అధ్యక్షుడు జక్కంపూడి రాజాకు శుభాకాంక్షలు అంటూ ఎద్దేవా

**కాకినాడ మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



అనపర్తి బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం కాకినాడలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైసీపీకి చెందిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పై తీవ్రమైన ఆరోపణలు ,విమర్శలు చేశారు. ఇటీవల ఓ ప్రెస్ మీట్ లో జక్కంపూడి రాజా వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు అంటూ సూర్యనారాయణ రెడ్డి ప్రకటించారు. రాజాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. రాజా పార్టీ అధ్యక్షుడు అయితే జగన్ ఎవరు అంటూ ప్రశ్నించారు. దోమాడలో ఓ లేఅవుట్ కు సంబంధించి భారీగా ముడుపులు తీసుకుని ఆ లేఔట్ బయట ఆర్ అండ్ బి స్థలంలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించేందుకు అప్పట్లో ఎమ్మెల్యే గా సూర్యనారాయణ రెడ్డి వారికి ఇళ్లస్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే కుటుంబాలను తన వెంట తిప్పుకుంటూ లేఅవుట్ యజమానులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు .వారికి ఆయనే పట్టాలు ఇచ్చారు. వైసీపీ నాయకులే ఆ స్థలాలు ఖాళీ చేయించాలంటూ లే అవుట్ యజమానులతో కలిపి ఆర్ అండ్ బి కి లేఖ రాశారు. ఇప్పుడు లేఅవుట్ యజమానులతో బేరం కుదరక తాను ఖాళీ చేయిస్తున్నానంటూ ఆరోపిస్తున్నారని విమర్శించారు. వారికి ఎమ్మెల్యే ఇచ్చిన ఇళ్లస్థలాల నకళ్ళను చూపించారు. లే అవుట్ యజమానుల నుంచి పూర్తిస్థాయిలో ముడుపులు ముట్టకపోవడంతోనే ఆయన ఆర్ అండ్ బీ స్థలం ఆక్రమించిన వారిని అడ్డుపెట్టుకుని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విమర్శించారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేరిట డబ్బులు వసూలు చేసి కాజేశారు. ఆక్సిజన్ ప్లాంట్ పేరిట కరోనా సమయంలో 90 లక్షలకు పైగా స్వాహా చేశారని విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్తి సూర్యనారాయణ రెడ్డిని తూర్పారపెట్టారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా మే డే



**జీలుగుమిల్లి, మే 1(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశాలతో ఘనంగా జి.ఎస్.ఎం కాంప్లెక్స్ వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పాల్గొని జనసేన జెండాను ఎగరవేశారు. మే డే సందర్భంగా మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కూటమి ప్రభుత్వం తామంతా అండగా ఉంటామని ఆయన అన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుడు జనసేన కార్యకర్త మెడబలిమి రామకృష్ణ ఇటీవల చనిపోవడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్మిక సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన నాయకులు సిరి శ్రీను, చిర్రి రాంపండు, పాలోజి దుర్గాప్రసాద్, పేరబత్తుల డేవిడ్ రాజ్, కోలా మధు, దేవుడు శ్రీను, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటాం

### -కార్మికుల ప్రయోజనాలు కాపాడే టీఎన్టీయూసి -పేపరుమిల్లులో టీఎన్టీయూసి జెండా ఎగరేస్తాం-రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని, వారికి ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్మిక పక్షపాతి అని, కార్మికుల ప్రయోజనాల కోసం టీఎన్టీయూసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మేడేను పురస్కరించుకుని టీఎన్టీయూసి ఆధ్వర్యంలో కంబాల చెరువు మదర్ థెరిసా పార్కు వద్ద గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులు హాజరయ్యారు. టీఎన్టీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మేడే వేడుకల కోసం మూడు రోజులుగా వర్రే శ్రీనివాసరావు, టిఎన్టీయూసి జిల్లా మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, టిఎన్టీయూసి నగర అధ్యక్షుడు నల్లం శ్రీను, బాక్సు ప్రసాద్, బట్లంకి ప్రకాష్ ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి చేసిన కృషి ఇప్పుడు కనిపిస్తోందని అభినందనలు తెలిపారు. దేశాభివృద్ధిలో కార్మికులది కీలక పాత్ర అని అందుకే కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. కార్మికుల చెమటతో పరిశ్రమలు నడుస్తాయని దేశాభివృద్ధిలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో కార్మికులు నష్టపోయారని విమర్శించారు. కార్మికుల సమస్యలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. పేపరుమిల్లులో టీఎన్టీయూసి జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. గ్యాస్ ఏజెన్సీ కార్మికులకు మంచి అగ్రిమెంటు చేయించామని అన్నారు. రెండేళ్ళ క్రితం మేడే నాడు తనను, తన తండ్రిని వైసీపీ నాయకులు అన్యాయంగా అరెస్టు చేసి జైలుకు పంపారని, కార్మికుల స్ఫూర్తితో పోరాడి బయటకు వచ్చామని గుర్తు చేశారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ టీడీపీ అనుబంధ సంఘాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్మికులకు, కార్మిక నాయకులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల గురించి ఆలోచించే పార్టీ వైస్సార్ కాంగ్రెస్

### -ఈఎస్ఐ ఆసుపత్రిని వందకోట్లతో అభివృద్ధి చేశా : మాజీ ఎంపీ భరత్




**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. కార్మిక శక్తి లేనిదే దేశాభివృద్ధి లేదన్నారు. మేడే సందర్బంగా భరత్ రామ్ నేతృత్వంలో ట్రేడ్ యూనియన్ నాయకుడు వాసంశెట్టి గంగాధరరావు, సప్పా ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థానిక కోటగుమ్మం సెంటర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి డీలక్స్ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు. తొలుత డా వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ పార్టీ పేరులోనే శ్రామిక ఇమిడి ఉన్న పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేసారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రెండున్నరేళ్లు కరోనాతో పోయిందని, మిగిలిన రెండున్నరేళ్లు జగనన్న సహకారంతో చేయదగిన రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసానని అన్నారు. అందులో భాగంగా ఒకప్పుడు వర్షం వస్తే వైద్యానికి కూడా వీలులేని పరిస్థితుల్లో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి వందకోట్లతో వందపడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామని భరత్ అన్నారు. అయితే అక్కడ సౌకర్యాల కల్పన, సిబ్బంది నియామకం వంటి విషయాల్లో ప్రస్తుత ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరారు. ఏదో విమర్శించడం కోసమో మరోదానికోసమో కాకుండా గత జగనన్న ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. మీ అందరి ఆశీస్సులతో మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తుందని, జగనన్న సీఎం అవుతారని భరత్ ధీమా వ్యక్తంచేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న వైఎస్ఆర్ టియుసి అధ్యక్షులు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర చేసి, ప్రజల కష్టాలు స్వయంగా చూసిన జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ఇచ్చిన హామీలు అమలు చేసారని అందులో భాగంగా పారిశుధ్య కార్మికుల జీతాలు 9వేలనుంచి 18వేలకు ఆతర్వాత 20వేలకు పెంచారని అన్నారు. అలాగే ఆటో కార్మికులకు, దర్జీలకు పదివేల రూపాయలు ఖాతాల్లో జమచేశారని, చేనేత కార్మికులకు 24వేల రూపాయలు ఖాతాల్లో వేశారని ఆయన అన్నారు. కార్మికులను అక్కున చేర్చుకున్నదెవరో గ్రహించాలన్నారు. ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా చంద్రబాబు కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మికుల హక్కులు సాధించబడ్డాయని, అయితే ప్రస్తుతం కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకు రావడం శోచనీయమన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా భరత్ నాయకత్వంలో మే 20న నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని గౌతమ్ రెడ్డి పిలుపు నిచ్చారు. రాబోయే రోజుల్లో ఈ రాజమండ్రిలో స్థిరమైన నాయకుడిగా భరత్‌కి కార్మికలోకం యావత్తు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున ఆటో కార్మికులు, నగర వైస్సార్సీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పెద్దఎత్తున ఆటోలు పాల్గొన్నాయి.

## 91.43 శాతం మందికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ - కలెక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తూర్పు గోదావరి జిల్లాలో 2,34,576 మంది పెన్షన్ లబ్ధిదారులలో మధ్యాహ్నం వరకు 2,14,463 మందికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.గురువారం స్థానిక హుకుంపేట గ్రామ పంచాయతీ కాపుల పేటలో ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ అధికారుల ద్వారా అత్యంత పకడ్బందీగా ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు తగిన విధంగా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,34,576 మందికి రూ.102, 08 , 64, 500 లకి గాను మధ్యాహ్నం వరకు 2,14,463 మందికి 93, 12, 99 ,000 వేలు పంపిణి చెయ్యడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా హుకుంపేట కాపుల పేటకు చెందిన మంచనా పద్ద (బెడ్ రీడెన్) తదితరులకు పెన్షన్ సొమ్ము అందచేశారు. కలెక్టర్ చేతుల మీదుగా చామకూరి నారాయణస్వామి - వృద్ధాప్య. పింఛను , బెజవాడ సత్యనారాయణ - దివ్యాంగ పింఛను , మానేపల్లి జయ - వితంతు పింఛను ను సొమ్ము అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడివో డి. శ్రీనివాస రావు, మండల ప్రత్యేక అధికారి/ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, పెన్షన్ చెల్లింపు అధికారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రధాని సభ నేపథ్యంలో సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష



**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో శుక్రవారం జరగనున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ సభకు జిల్లా నుంచి వివిధ వర్గాలు ప్రజలు పాల్గొననున్న నేపథ్యంలో సమన్వయ శాఖల అధికారుల తో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాకి చెందిన ప్రజలు, వివిధ పథకాల ప్రయోజనం పొందిన లబ్ధిదారులు ప్రధాని కార్యక్రమానికి వెళ్తున్న నేపథ్యంలో రవాణా వ్యవస్థ పై సమీక్ష నిర్వహించి, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలు , లబ్దిదారులు తరలి వెళుతున్న బస్సులలో మంచి నీరు, మజ్జిగ పాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఇతర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల గమనాన్ని ట్రాక్ చేయాలని చెప్పారు. శ్రీకాకుళం నుంచి వస్తున్న వారికి రాజమహేంద్రవరం లో తగిన తాత్కాలిక వసతులు, సహకారం అందించాలని చెప్పారు. ప్రధాని కార్యక్రమానికి హాజరై, తిరిగి వచ్చేవరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, డ్వామా పిడి ఎమ్. నాగమల్లేశ్వర రావు, డిఆర్డిఏ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (జేడి) ఎల్. అప్పలకొండ , డిఎల్డిఓ పి వీణాదేవి, ఏ. స్లీవా రెడ్డి, ఆర్టీవో (రవాణా) ఆర్. సురేష్, డిపిఆర్వో బాలకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మన్యం కవి నూనె రమేష్ కు ప్రపంచ సాహితీ సంబరాలకు ఆహ్వానం

**చింతూరు, మే 1(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సి.ఈ.ఓ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మే10, 11 తేదీలో శని, ఆదివారాలలో ఏలూరు జిల్లా ఏలూరు పట్టణం మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపం సెంట్రల్ ఏ.సిలో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు - శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవములు కార్యక్రమానికి స్థానిక కవి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నూనె రమేష్ ఆహ్వానం అందినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రపంచ కవితోత్సవంలో సాహిత్య సదస్సులు, కళాప్రదర్శనలు -పుస్తకావిష్కరణలు తదితర సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రపంచ సాహిత్య, కళారంగ చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్డ్ రికార్డును కైవసం చేసుకోనుందని అన్నారు. ఇంత గొప్ప ప్రపంచ స్థాయి సాహితీ కార్యక్రమంలో పాల్గొనుటకు ఆహ్వానం అందటం పట్ల నూనె రమేష్, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రపంచ సాహితీ సంబరాలు విజయవంతం కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, సమన్వయకర్త కొల్లి రామావతి,మహిళా అధ్యక్షురాలు జి. ఈశ్వరికి ధన్యవాదములు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఊరు వాడ రెపరెపలాడిన ఎర్రజెండా





**కాకినాడ మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిఐటియు జెండాను ఎగరవేశారు. అందులో భాగంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో నగర కన్వీనర్ మలకా వెంకటరమణ అధ్యక్షతన మేడే జెండాను సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషు బాబ్జి ఎగరవేశారు. అనంతరం శేషు బాబ్జి, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, ఏపీ ఎమ్మెస్ ఆర్ యు నాయకులు వర్మ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఒక పండగ వాతావరణంలో జరుపుకునే ఏకైక రోజు మేడే అని అన్నారు. 139 మే డే ను కార్మికులు నేడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. కాకినాడ నగరంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు జండా ఆవిష్కరణలు చేస్తున్నావని వాస్తవానికి ఈ మే డే యొక్క ప్రాధాన్యత అందరికీ తెలియాలని అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మికులకు హక్కులుగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావాలని పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేసుకుని రాష్ట్రాలకు అమలు చేసుకునే అధికారం కట్టబెట్టారని తెలియజేశారు. ఏ రంగంలోనూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. కనీస వేతనాల సవరణ చేసి 14 ఏళ్ళు పైబడి అవుతుందని ప్రభుత్వాలు మారుతున్న గాని కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు నిర్ణయించే పని చేయడం లేదు ఇది చాలా దారుణం. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నవి. కార్మికుల వేతనాలు రోజురోజుకు దిగజారుతున్నవి. ఇటువంటి తరుణంలో 139 వ మేడే ను పురస్కరించుకుని ఈ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ, కనీస వేతనాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్స్ తో సమ్మెలోకి వెళ్తున్నామని ఈ సమ్మెను జయప్రదం చేయడానికి కార్మికులు కృషి చేయాలని కోరారు. నేడు నగరంలో మున్సిపల్ శానిటేషన్ వాహన డ్రైవర్స్ యూనియన్, జి జి హెచ్ శానిటేషన్ యూనియన్, జి జి హెచ్ మెస్ వర్కర్స్ యూనియన్, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్, పోర్టు జట్టు వర్కర్లు, సర్వే ట్రాలీ వర్కర్లు, అర్బన్ హెల్త్ సెంటర్స్ సిబ్బంది, మున్సిపల్ వర్కర్లు, మున్సిపల్ క్లాప్ వాహన డ్రైవర్లు, మరియు అంగనవాడి, ఆశా వర్కర్లు నగరంలో పతాకావిష్కరణలు ఘనంగా నిర్వహించారని అన్నారు. అనంతరం సిఐటియు ఆఫీసు నుంచి మోటార్ సైకిల్స్ తో ర్యాలీగా ఇంద్ర పాలెం లాకులు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ మీదుగా మెయిన్ రోడ్డు లో దేవాలయం వీధి నుంచి సుందరయ్య భవనం వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, ఏపీ ఎమ్మెస్ ఆర్ యు నాయకులు వర్మ, అప్పారావు, శ్రీనివాస్, అంగన్వాడి నాయకులు రమణమ్మ, జ్యోతి, రమ, ఆశా నాయకులు, సిహెచ్ వేణి, ఎం నాగలక్ష్మి, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, కృష్ణ, శ్రీను, అర్బన్ హెల్త్ సెంటర్స్ నాయకులు సత్యనారాయణ యుటిఎఫ్ నాయకులు రవి చక్రవర్తి, నగేష్, వరహాలు బాబు, రవి శ్రీనివాస్, కే ఎం ఎం ఆర్ ప్రసాద్, వర్మ, పోర్టు ఫ్యాబ్రికేషన్ యూనియన్ నాయకులు రాజేంద్రప్రసాద్, సూర్యనారాయణ, ఆఫీస్ కార్యదర్శి రాణి, అమృత, విద్యా తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**ఎటపాక, మే 1 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

సీపీఐ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గన్నవరం మాజీ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు స్మారక స్థూపం వద్ద సీపీఐ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లడుతూ రైతు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాద%శీ% కార్మికుల హక్కుల కోసం ఆనాడు చికాగోనగరంలో ప్రారంభమైన పోరాటం నేడు ఎర్ర జెండాగా మారి మనకు కార్మిక చట్టాలను తెచ్చి పెట్టిందన్నారు.కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతీఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్మికులు చాలిచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. ప్రతీ కార్మికునికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని లాభాలను సమకూర్చాలని కోరారు. పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న మార్క్స్ మహనీయుని పిలుపును ముందుకు తీసుకుపోవాలని కోరారు. కార్మికహక్కుల రద్దుతో పాటు, పరిశ్రమ లను మూసివేసి నిరుద్యోగాన్ని పెంచుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. మరిన్ని కార్మికహక్కుల కోసం పోరాటాలు ముందుకు తీసుకుపోవాలని కోరారు.గడ్డం భద్రమ్మ,సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారయణ, డివిజన్ నాయకులు వరద బ్రహ్మం, చంటి, సత్యరాజు, సున్నం శ్రీను, సోయం కామేశ్వరరావు, చింటూ, పిట్టల వెంకటేశ్వరావు, సవలం రాములు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు పరిశీలించిన వీసీ ప్రసన్నశ్రీ

**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎగ్జామినేషన్స్ మరియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ భవనాలను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ పరిశీలించారు. గురువారం విశ్వవిద్యాలయంలో భవన నిర్మాణాలను పరిశీలించిన వీసీ ఇంజనీర్లకు పలు సూచనలు తెలియజేశారు. భవన నిర్మాణాల నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దు అన్నారు. యూనివర్సిటీ ఇంజనీర్లు ఎప్పటికప్పుడు నిర్మాణాలను పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ భవనం రూ. 8.25 కోట్లు అంచనా వ్యయంతో నిర్మాణం జరుగుతుందని, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం రూ. 20.05 కోట్లతో నిర్మాణంలో ఉందని తెలియజేశారు. నన్నయ విశ్వవిద్యాలయంలో భవన నిర్మాణాల కొరత ఉందని ఈ రెండు భవనాలు పూర్తి అయితే సమస్య కొంతవరకు తీరుతుందన్నారు. భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరగా అప్పగించాలని ఇంజనీర్లకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ప్రముఖ కార్టూనిస్ట్ వినోద్ కు బాపు రమణ పురస్కారం



**సఖినేటిపల్లి:మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సత్కళాభారతి హాస్యానందం సంయుక్తంగా ప్రతీ సంవత్సరం తెలుగు-కార్టూనిస్టుల దినోత్సవం మే 20 వ తేదీని పురస్కరించుకోని అందజేసే ప్రతిష్టాత్మక బాపు-రమణ పురస్కారం 2025 సంవత్సరానికి గాను ప్రముఖ కార్టూనిస్ట్ సఖినేటిపల్లి చింతావారి పేటకు చెందిన ఉపాధ్యాయుడు వినోద్ ను ఎంపిక చేశారు.ఈ మేరకు నిర్వాహకులు నుంచి సమాచారం అందినట్లు వినోద్ తెలిపారు. మే 20 వతేదీన హైద్రాబాద్ రవీంద్ర భారతి లో పురస్కారం మరియు నగదు బహుమతి అందివ్వనున్నారని ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు తనికెళ్ళ భరణి,రాజేంద్ర ప్రసాద్ లతో పాటు రాజకీయ పుర ప్రముఖులు హాజరు కానున్నారని వినోద్ తెలిపారు. ఇంతవరకు 30 ఏళ్ళ నుంచి కార్టూన్లు గీస్తున్న వినోద్ ఇంతవరకు 10 వేల కార్టూన్ లతో పాటు 142 అంతర్జాతీయి, జాతీయ అవార్డులను గెలుచుకున్నారు. పురస్కారానికి ఎంపికయిన వినోద్ ను సర్పంచ్ గొల్లమందలు చిట్టి బాబు, ఎంపిపి వీరా మల్లి కార్జునరావు ఉపాధ్యాయలు, అభినందనలు తెలియజేసారు.

## క్రీడా స్ఫూర్తితో ఆడాలి -ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



**చింతూరు, మే1 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)):**


గురువారం మండలంలోని కుమ్మూరు గ్రామంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, టీడీపీ నాయకులు జమాల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని, దురలవాట్లకు దూరంగా ఉంచుతాయని అన్నారు. శారీరక దారుద్యం, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయన్నారు. నేటి యువతే దేశానికి యువ శక్తిగా మారాలని, రాబోయే తరాలకు మార్గదర్శకత్వం కావాలని అన్నారు. నేటి కాలంలో యువత విలువైన కాలాన్ని సెల్ఫోన్ల క్రీడల్లో, బెట్టింగులు వంటి ప్రమాదకరమైన సెల్ ఫోన్ క్రీడలకు లోను అవుతున్నారని అటువంటి వాటిని దరి చేరనియకుండా అందరూ జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 వేల రూపాయల నగదును అందజేశారు. మొదటి ప్రైజ్ మనీ 70 వేల రూపాయలు, రెండవ ప్రైజ్ మనీ 40,000 గా ప్రకటించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో 64 టీంలు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై రమేష్, గ్రామ పెద్దల కమిటీ సభ్యులు బాబు, నారాయణ మాస్టర్ రాము, దినేష్, హరి, జంపు, శివ జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, రసూల్, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డిఎస్సీ మెటీరియల్ పంపిణీ



**టీ.నర్సాపురం, మే1(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

బొర్రంపాలెం అంబేద్కర్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన 30 వేల విలువ చేసే డి.ఎస్.సి మెటీరియల్ 72 మందికి పంపిణీ చేసినట్లు సభ్యులు జోడాల వెంకట్ అన్నారు. బొరంపాలెం గ్రామంలో ఉద్యోగస్తులందరూ ఒక సంఘంగా ఏర్పడి నిరుద్యోగులయిన యువతకు 30 వేల విలువ చేసే డి.ఎస్.సి మెటీరియల్, టెస్ట్ పేపర్స్ 72 మంది విద్యార్థులకు అందించారని బొర్రంపాలెం అంబేద్కర్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకులు జోడాల వెంకట్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో కనీసం 10 మంది అయిన సంవత్సరానికి ఉద్యోగులుగా మార్చడానికి మా ఉద్యోగులు అందరం కృషి చేస్తామని, ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. గుమ్మళ్ళ వేంకటేశ్వరరావు మాట్లాడుతూ మన పిల్లలు అన్ని స్థాయిలలో ముందుకు వెళ్లేందుకు ఈ పుస్తకాలు అవసరం అని, మంచి స్థాయిలో ఉండేందుకు మేము సహాయ, సహకారాలు అందిస్తామని ఉద్యోగుల తరుపున అభయం ఇచ్చారు. తాత్కాలిక ట్రెజరర్ కలపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరూ మంచి స్థాయిలో ఉండాలని అన్నారు. కలపర్తి రాజు మాట్లాడుతూ నిరుద్యోగస్తులైన యువత యువకులందరికీ సరైన గైడెన్స్ మేము అందిస్తామని అదే విధంగా 10వ తరగతి అత్యున్నత మార్కులు పొందిన వారికి క్యాష్ ప్రైస్ ఇచ్చి వారందరిని కూడా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు మేము కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అందుగుల వెంకట్, కలపర్తి భాను, బుడుపుల సూర్యం, బుడుపుల శ్రీను, బుడుపుల రమేష్, సుందరం, రారాజు, రాజేష్, బండారు లక్ష్మీ నారాయణ, శివ శంకర్ మొదలైన సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బుక్స్ తీసుకున్న ఉద్యోగార్థులు సంతోషంతో రానున్న పరీక్షలలో విజయం సాధిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన సూర%శీ% జగన్ 501 మార్కులు సాధించినందుకు 1500 రూపాయలు, రెండవ స్థానం పొందిన నల్లమిల్లి మమత కు 1000 రూపాయల క్యాష్ ప్రైజ్ అందించారు. ఇది నిరంతరం జరిగే ఉద్యోగ ప్రక్రియ అని ప్రతీ సంవత్సరం మేము ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అన్నారు.



# అత్యుత్తమంగా బౌలింగ్ చేయడానికి ప్రయత్నించా: చాహల్

**చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్‌కు మధ్య మంగళవారం మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందిండి. చాహల్ హ్యాట్రిక్ సాధించి ఈ విజయంలో ప్రముఖ పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో తాను రాణించడానికి కారణం ఏంటో అతడు వివరించాడు.**



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందిండి. చాహల్ హ్యాట్రిక్ సాధించి ఈ విజయంలో ప్రముఖ పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో తాను రాణించడానికి కారణం ఏంటో అతడు వివరించాడు. పేస్ బౌలర్లు సంధించిన స్లో బంతులను గమనించిన తర్వాత తన లైన్‌లో మార్పులు చేసుకున్నట్లు అతడు తెలిపాడు. ఈ మ్యాచ్‌లో 19వ ఓవర్లో రెండో బంతికి చాహల్ మొదట ఎంఎస్ ధోనీని (11) పెవిలియన్ బాట పట్టించాడు. తర్వాత నాలుగో బంతికి దీపక్ హుడా (2), అయిదో బంతికి అన్షుల్ కాంబోజ్ (0), ఆరో బంతికి నూర్ అహ్మద్ (0)ను ఔట్ చేసి హ్యాట్రిక్ సాధించాడు. ఈ సీజన్‌లో ఏ బౌలర్‌కైనా ఇదే తొలి హ్యాట్రిక్. మొత్తంగా చాహల్‌కిది రెండోది కావడం విశేషం.

'పేసర్లు తమ కోటా పూర్తి చేసుకున్న తర్వాత నాకు 19 లేదా 20వ ఓవర్ బౌలింగ్ చేయడానికి అవకాశం వస్తుందని భావించా. దానికి అనుగుణంగా నన్ను నేను సిద్ధం చేసుకున్నా. పేసర్లు వేసిన స్లో బంతులను గమనించా. అవి పిచ్‌ను తాకిన తర్వాత బ్యాట్ మీదకు సరిగా రావడం లేదు. నెమ్మదిగా ఆగి వస్తున్నాయి. ఆ బంతులను పరిశీలించిన తర్వాత నేను ఏ లైన్‌లో బౌలింగ్ చేయాలో ఓ అంచనాకు వచ్చా. ముందైతే నేను హ్యాట్రిక్ గురించి ఆలోచించలేదు. బౌలింగ్‌లో నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించా' అని చాహల్ మ్యాచ్ అనంతరం తన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో ఐపీఎల్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో మాట్లాడాడు.

'క్రీజులో మహీభాయ్ ఉన్నాడని నాకు తెలుసు. మరో ఎండ్‌లో శివమ్ దూబే ఉన్నాడు. నేను ఎలా అయినా సరే.. నా ఓవర్లో వికెట్ సాధించాలని అనుకున్నా. వాళ్లు నా బౌలింగ్‌లో సిక్స్‌లు కొడతారా అని ఆలోచించలేదు. నేను అత్యుత్తమంగా బౌలింగ్ చేయాలని మాత్రమే చూశా' అని వివరించాడు.

# అతడిపై అంత దృష్టి వద్దు

మెరుపు సెంచరీతో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే ఇప్పుడు చర్చంతా. రాజస్థాన్ కోచ్ రాహుల్ మాత్రం జనం దృష్టి నిరంతరం అతడిపై ఉండకూడదని కోరుకుంటున్నాడు. కానీ అది తన నియంత్రణలో లేనిదని అన్నాడు. "ప్రజల దృష్టి నుంచి పూర్తిగా అతణ్ని తప్పించడం సాధ్యం కాదు. జనం అతడి గురించి చేసే చర్చలను నేను నియంత్రించలేను. నేను విలేకరుల ముందుకొస్తే ప్రశ్నలన్నీ వైభవ్ గురించే అడుగుతున్నారు" అని అన్నాడు. అందరూ వైభవ్‌నే ఆసక్తిగా చూస్తున్న నేపథ్యంలో అతణ్ని కాపాడడమెలా అన్న ప్రశ్నకు ద్రవిడ్ స్పందించాడు. "ఈ పరిస్థితి వైభవ్‌కు సవాలుతో కూడుకున్నదే. అదే సమయంలో ఉత్తేజం కూడా కలుగుతుంది. అతడిపై మనం ఎక్కువ దృష్టి సారించకూడదన్నది నా ఉద్దేశం. కానీ అలా జరగదని చెప్పలేం. అది జరుగుతుందని గుర్తించి.. అతడికి మద్దతివ్వాలి" అని అన్నాడు. వైభవ్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నదేంటి అన్న ప్రశ్నకు బదులిస్తూ.. "అతడి నిర్భీతి, ఏ పరిస్థితుల్లోనూ సంయమనం కోల్పోకపోవడం నన్ను ఆకట్టుకున్నాయి. సాధారణంగా ఇంత చిన్న వయసు వారిలో ఆ లక్షణాలు కనపడవు. అతడు చాలా రకాల షాట్లు ఆడగలడు. ముందు ముందు ఇంకా మెరుగుపడతాడు" అని ద్రవిడ్ చెప్పాడు.




### వైభవ్ ప్రతిభావంతుడే.. కానీ...

మదన్‌లాల్: కెరీర్‌లో ముందుకు సాగాలంటే ప్రతిభ ఒక్కటే సరిపోదని రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి భారత మాజీ ఆల్‌రౌండర్ మదన్‌లాల్ అన్నాడు. క్రమశిక్షణ, ఏకాగ్రత కూడా అవసరమని సూచించాడు. "వైభవ్ ప్రతిభావంతుడు. కేవలం ప్రతిభతోనే విజయం సాధించలేం. ఏకాగ్రత, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం తప్పనిసరి. ఈ ప్రక్రియ సరిగ్గా ఉంటే అతను అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తాడు. వైభవ్ లాంటి కుర్రాడిని నేనెప్పుడూ చూడలేదు. చాలా చిన్న వయసులో మాపై ఆడిన సచిన్ తెందుల్కర్ రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో 80 పరుగులు సాధించాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లి వచ్చాడు. అతను ఇప్పటికీ ఆడుతున్నాడు. ప్రస్తుతం వైభవ్ గురించి ప్రతి ఒక్కరు మాట్లాడుకుంటున్నారు. అతనికి సూపర్ స్టార్ లక్షణాలన్నీ ఉన్నాయి. దేవుడిచ్చిన ప్రతిభ అది. దాన్ని ఎలా ఉపయోగించుకుంటాడన్నదే కీలకం. నిజాయతీ, క్రమశిక్షణ, ఎదుగుదల చాలా ముఖ్యమైనవి. కుటుంబం మద్దతు కూడా. తల్లిదండ్రుల క్రమశిక్షణ, మద్దతు అదనపు ప్రేరణను ఇస్తుంది" అని మదన్‌లాల్ వివరించాడు..

# అర్షద్ నదీమ్ ఇన్‌స్టా ఖాతా భారత్‌లో బ్లాక్!

**పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో పాక్‌కు సంబంధించి యూట్యూబ్ ఛానల్స్ ఇతర సోషల్ మీడియా ఖాతాలను మన దేశంలో బ్లాక్ చేసిన భారత్.. తాజాగా మరో క్రీడాకారుడి ఖాతాపై చర్యలు చేపట్టింది. ఆ దేశ అథ్లెట్ అర్షద్ నదీమ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను భారత్‌లో నిలిపివేసింది.**



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది ప్రాణాలు బలిగొన్న సంగతి తెలిసిందే. దీంతో పాక్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ ఎదురుచూస్తోంది. ఇందులోభాగంగా ఇప్పటికే ఆ దేశ యూట్యూబర్ హనియా ఆమిర్‌తో పాటు పలువురు క్రీడాకారుల సామాజిక మాధ్యమ ఖాతాలను బ్లాక్ చేసింది. తాజాగా నదీమ్ ఇన్‌స్టా ఖాతాలను నిలిపివేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెట్ అర్షద్ నదీమ్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. జావెలిన్ త్రోలో 92.97 మీటర్లు విసిరి స్వర్ణం సాధించాడు.

కాగా.. ఉగ్రదాడి ఘటన తర్వాత పాకిస్థాన్‌తో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. దేశం విడిచి వెళ్లిపోవాలని పాక్ జాతీయులకు భారత ప్రభుత్వం ఆంక్షలు విధించింది. అందుకు గడవు కూడా విధించింది. ఇప్పటివరకు 780కి పైగా దేశం విడిచి వెళ్లిపోయారు. వారిలో 55 మంది దౌత్యాధికారులు, వారి డిపెండెంట్లు, సహాయక సిబ్బంది, 8 మంది పాకిస్థాన్ వీసాలు ఉన్న భారతీయులున్నారు.

# పంజాబ్ కింగ్స్‌తో సామ్ కరన్ వివాదం!



**సామ్ కరన్ ఔటైన తర్వాత పెవిలియన్‌కు వెళ్తూ... పంజాబ్ కింగ్స్ డగౌట్ వైపు చూస్తూ ఏవో సంజ్ఞలు చేశాడు. ఈ వీడియో వైరల్‌గా మారింది. దీంతో కరన్‌కు పంజాబ్‌కింగ్స్‌తో ఏదో వివాదం ఉందనే వాదన వినిపిస్తోంది.**

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్ సందర్భంగా చెన్నై ఆటగాడు సామ్ కరన్ వ్యవహరించిన తీరు నెట్టింట చర్చకు దారితీసింది. గతంలో పంజాబ్ యాజమాన్యంతో అతడికి వివాదం జరిగి ఉండొచ్చనే అనుమానాలు మొదలయ్యాయి. చెన్నై ఇన్నింగ్స్ 18వ ఓవర్లో సామ్ కరన్ ఔటైన తర్వాత పెవిలియన్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ డగౌట్ వైపు చూస్తూ ఏవో సంజ్ఞలు చేశాడు. ఈ దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. దీంతో కరన్‌కు ఆ జట్టుతో ఏదో వివాదం ఉందనే వాదన వినిపిస్తోంది. గతంలో అతడు పంజాబ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సీజన్‌కు ముందు అతడిని కింగ్స్ వదులుకోవడంతో వేలంలో చెన్నై దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో కరన్ 47 బంతుల్లోనే 88 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో అతడికి ఇదే తొలి హాఫ్ సెంచరీ. ఇప్పటివరకు కేవలం నాలుగు మ్యాచుల్లో మాత్రమే ఆడాడు. నిన్నటి మ్యాచ్‌లో 48 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న చెన్నైను కరన్ తన ఇన్నింగ్స్‌తో ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే బ్రెవిస్‌తో కలిసి 78 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అయితే, అతడి పోరాటం వృథా అయ్యింది. పంజాబ్ చేతిలో చెన్నై ఓటమి పాలైంది. ఈ పరాజయంతో చెన్నై సూపర్ కింగ్స్ అధికారికంగా ప్లేఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించినట్లైంది.

# మేము ఇంకొన్ని పరుగులు చేయాల్సింది : ధోనీ



**ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ప్రదర్శన అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. బుధవారం పంజాబ్‌కింగ్స్‌తో ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై నాలుగు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ పరాజయంతో ప్లేఆఫ్స్ రేస్ నుంచి అధికారికంగా వైదొలిగిన తొలి టీమ్‌గా చెన్నై నిలిచింది. ఈ జట్టు వరుసగా రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌నకు చేరకుండానే ఇంటిదారి పట్టింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై ఒక దశలో 200 పరుగులు దాటేలా కనిపించింది. కానీ చాహల్ మాయతో చివరికి 19.2 ఓవర్లకు 190 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన పంజాబ్ కింగ్స్ 19.4 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 194 రన్స్ చేసింది.**

'ఈ సీజన్‌లో మేం మొదటిసారి చెప్పుకోదగ్గ స్కోర్ చేశాం. కానీ ఇంకొన్ని పరుగులు చేసి ఉంటే బాగుండేది. అలాగే మేం క్యాచ్‌లను ఒడిసిపట్టి ఉండాల్సింది. బ్రెవిస్, సామ్‌కరణ్‌ల మధ్య భాగస్వామ్యం బాగుంది. మేం మరో నాలుగు బంతులు మిగిలిఉండగానే ఆలౌట్ అయ్యాం. నలుగురు బ్యాటర్లు వెంటవెంటనే ఔటయ్యారు. ఇలా ఈ బంతులు మేం వృథా చేసుకున్నాం. వీటినీ సమర్థంగా వాడుకొని ఉండాల్సింది. సామ్‌కరణ్ పోరాటయోధుడు. చక్కగా ఆడాడు. కానీ మేం మరో 15 పరుగులు అదనంగా చేసి ఉంటే బాగుండేది. మిడిల్ ఆర్డర్‌లో బ్రెవిస్ కూడా తనవంతు పాత్ర పోషించాడు' అని మ్యాచ్ అనంతరం ధోనీ అన్నాడు.

ఈ మ్యాచ్‌లో సామ్ కరణ్ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. కేవలం 47 బంతుల్లోనే 88 పరుగులు చేశాడు. తొమ్మిది ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. పవర్‌ప్లేలో చెన్నై 3 వికెట్ల నష్టానికి 48 పరుగులు చేసింది. సామ్‌కరణ్ బ్రెవిస్‌తో కలిసి 78 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇదే చెన్నై పెద్ద స్కోర్ చేసేలా సాయపడింది. కానీ ఆఖర్లో చాహల్ ధోనీ వికెట్ తీసిన తర్వాత దీపక్ హుడా, అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్‌లను వరుస బంతుల్లో ఔట్ చేసి ఐపీఎల్‌లో తన రెండో హ్యాట్రిక్‌ను సాధించాడు. చివర్లో చాహల్ విజృంభించడంతో మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే చెన్నై 190 పరుగులకే ఆలౌటైంది.

## హిట్ 3 సక్సెస్ సెలబ్రేషన్స్.. దర్శకుడిని రంగులతో ముంచెత్తాడుగా..



నాని హీరోగా శైలేష్ కొలను తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ హిట్ 3 చిత్రం కాగా, ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం సాధించింది. నాని మరోసారి తన పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టాడు. నాని హీరోగా శైలేష్ కొలను తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ హిట్ 3 చిత్రం కాగా, ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం సాధించింది. నాని మరోసారి తన పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టాడు. ఓ వైపు సీరియస్ ట్రాక్ నడుస్తున్నపుడే.. మధ్య మధ్యలో నాని, శ్రీనిధి మధ్య సీన్స్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. సెకండాఫ్ అంతా ట్విస్టులు, టర్నులతో అదిరిపోయింది.ముఖ్యంగా చివరి 40 నిమిషాలు అయితే నెక్ట్స్ లెవల్ అని చెప్పాలి. హిట్ 1, 2 కేసులతో ఈ సినిమాను ముడిపెట్టిన విధానం ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంది.ప్రథమార్ధం అంతా స్క్రీన్‌ప్లే బేస్డ్‌గా సినిమా సాగగా, సెకండాఫ్ మొత్తం సినిమా స్ట్రయిట్ నేరేషన్. ఓ విధంగా 80లో చిరంజీవి నటించిన 'కిరాతకుడు' సినిమాను గుర్తు చేస్తుంది. మాస్ ప్రేక్షకులకు నిజంగా ఇది విజువల్ ఫీస్టే. అసలు అర్జున్ సర్కార్ కేరక్టర్ ఇంట్రో నుంచే ఆ పాత్రపై ఆసక్తిని రేకెత్తించాడు దర్శకుడు శైలేష్ కొలను. శైలేష్ 'హిట్' మూడో భాగాన్ని జనం మెచ్చేలా తీసిన కూడా హింసపాళ్లు కూసింత ఎక్కువైంది అని చెప్పాలి. చివర్లో అడవి శేష సడన్ ఎంట్రీ, 'హిట్ 4' అంటూ కార్తీ ఎంటర్ అవ్వగానే.. థియేటర్ దద్దరిల్లిపోయింది. అయితే హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన మూడు చిత్రాలు సూపర్ హిట్ అవ్వడం విశేషం.ఇక హిట్ 3 సినిమా సక్సెస్ టాక్ తెచ్చుకోవడంతో మూవీ యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంది. ఈ సంతోషంతో నాని డైరెక్టర్ శైలేష్ కొలనుకు రంగులు పూశాడు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. నాని అయితే ఫుల్ ఖుష్‌లో ఉన్నాడు. మరోవైపు శైలేష్ చివరిగా తీసిన సైంధవ్ ఫ్లాప్ కావడంతో డీలా పడ్డ దర్శకుడు ఇప్పుడు హిట్ తో మరింత జోష్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. త్వరలో నాగార్జునతో ఓ మూవీ ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. మరోవైపు నాని ప్రస్తుతం ది ప్యారడైజ్ అనే చిత్రంతో బిజీగా ఉన్నాడు.

## హాస్యాన్ని అర్థం చేసుకోలేని వాళ్ళకి శ్రీవిష్ణు క్షమాపణలు



టాలీవుడ్ యువ హీరో శ్రీవిష్ణు తాజాగా తన కొత్త చిత్రం 'సింగిల్' మే 9 న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌లోని కొన్ని డైలాగులు వివాదం సృష్టించాయి. ఈ ట్రైలర్‌లోని 'శివయ్యా..' అనే డైలాగ్ మంచు విష్ణు నటిస్తున్న 'కన్నప్ప' చిత్ర బృందాన్ని బాధించాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీవిష్ణు కన్నప్ప టీమ్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఈ డైలాగ్‌లు కన్నప్ప టీమ్‌ను హర్ట్ చేశాయని, ఈ విషయం శ్రీవిష్ణు దృష్టికి రాగానే, ఆయన వెంటనే స్పందించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేస్తూ, తమ ఉద్దేశం ఎవరినీ బాధించడం కాదని, అయినప్పటికీ ఎవరైనా హర్ట్ అయితే క్షమాపణలు చెబుతున్నట్లు తెలిపారు.శ్రీవిష్ణు తన వీడియో సందేశంలో, 'సింగిల్' ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్‌లు 'కన్నప్ప' టీమ్‌ను హర్ట్ చేశాయని తెలిసింది, ఇది మా ఉద్దేశం కాదు, ఒకవేళ ఈ డైలాగ్‌ల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే, మేము హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నాం, ఈ డైలాగ్‌లను ట్రైలర్ నుంచి తొలగిస్తున్నాం, అలాగే అవి సినిమాలో కూడా ఉండవు, అని పేర్కొన్నారు.'సింగిల్' చిత్రం శ్రీవిష్ణు నటిస్తున్న ఓ ఫన్ ఎంటర్‌టైనర్, ఇందులో కేతిక శర్మ, ఇవానా కీలక పాత్రలు పోషిస్తున్నారు. మరోవైపు, 'కన్నప్ప' మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది. ఈ చిత్రం శివభక్తుడైన కన్నప్ప జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతోంది.కొందరు శ్రీవిష్ణు సమయానికి స్పందించి, క్షమాపణలు చెప్పడం సరైన నిర్ణయమని అభినందిస్తుంటే, మరికొందరు హాస్యాన్ని హాస్యంగా అర్థం చేసుకోకపోవడం దురదృష్టమని భావిస్తున్నారు. మొత్తానికి శ్రీవిష్ణు క్షమాపణలతో ఈ సమస్యను సున్నితంగా పరిష్కరించే ప్రయత్నం చేశారు.

## వేవ్స్ సమ్మిట్‌లో కలిసిన స్టార్ హీరోలు.. చాలా రోజుల తర్వాత ఇలా




నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ –వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు.అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

## చిరంజీవికి చెల్లిగా.. ప్రభాస్‌కు భార్యగా నటించిన ఏకైక స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా



ఇండస్ట్రీలో ఏదైనా సాధ్యమే. ఒక హీరోతో స్క్రీన్ షేర్ చేసుకున్న భామ.. అదే హీరోకు జోడీగా కాకుండా ఇతర పాత్రల్లోనూ నటించిన సందర్భాలు బోలెడుంటాయి. అదే విధంగా.. తోపు హీరోయిన్‌గా ఇండస్ట్రీని ఏలిన భామలు కూడా కొన్ని సందర్భాల్లో పాత్ర డిమాండ్ చేస్తే హీరోకు చెల్లెలిగా చేయడానికి కూడా వెనకాడరు. ఇండస్ట్రీలో ఏదైనా సాధ్యమే. ఒక హీరోతో స్క్రీన్ షేర్ చేసుకున్న భామ.. అదే హీరోకు జోడీగా కాకుండా ఇతర పాత్రల్లోనూ నటించిన సందర్భాలు బోలెడుంటాయి. అదే విధంగా.. తోపు హీరోయిన్‌గా ఇండస్ట్రీని ఏలిన భామలు కూడా కొన్ని సందర్భాల్లో పాత్ర డిమాండ్ చేస్తే హీరోకు చెల్లెలిగా చేయడానికి కూడా వెనకాడరు.ఇండస్ట్రీలో ఏదైనా సాధ్యమే. ఒక హీరోతో స్క్రీన్ షేర్ చేసుకున్న భామ.. అదే హీరోకు జోడీగా కాకుండా ఇతర పాత్రల్లోనూ నటించిన సందర్భాలు బోలెడుంటాయి. అదే విధంగా.. తోపు హీరోయిన్‌గా ఇండస్ట్రీని ఏలిన భామలు కూడా కొన్ని సందర్భాల్లో పాత్ర డిమాండ్ చేస్తే హీరోకు చెల్లెలిగా చేయడానికి కూడా వెనకాడరు.ఇప్పుడు మనం అలాంటి హీరోయిన్ గురించే మాట్లాడుకోబోతున్నాం. ఈ బ్యూటీ.. తెలుగులో స్టార్ హీరోయిన్. ఒకప్పుడు ఇండస్ట్రీని ఏలింది. అయితే, పాత్ర డిమాండ్ చేయడం.. ఆ రోల్‌లో నేను బాగా సెట్టవుతాను అనుకుని ఒకప్పుడు హీరోకు జోడీగా నటించిన ఈ బ్యూటీ.. ఆయనకే చెల్లెలిగా కూడా నటించింది.ఇప్పుడు మనం అలాంటి హీరోయిన్ గురించే మాట్లాడుకోబోతున్నాం. ఈ బ్యూటీ.. తెలుగులో స్టార్ హీరోయిన్. ఒకప్పుడు ఇండస్ట్రీని ఏలింది. అయితే, పాత్ర డిమాండ్ చేయడం.. ఆ రోల్‌లో నేను బాగా సెట్టవుతాను అనుకుని ఒకప్పుడు హీరోకు జోడీగా నటించిన ఈ బ్యూటీ.. ఆయనకే చెల్లెలిగా కూడా నటించింది. అలా.. చిరంజీవికి ఒకప్పుడు భార్యగా, ఆ తర్వాత చెల్లిగా నటించింది. ఇక్కడ మరో విశేషం ఏంటంటే.. ఆ బ్యూటీ ప్రభాస్‌కు లవర్‌గా నటించింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరా అనుకుంటున్నారా? ఆమె మరెవరో కాదు.. లేడీ సూపర్ స్టార్ నయనతార.అలా.. చిరంజీవికి ఒకప్పుడు భార్యగా, ఆ తర్వాత చెల్లిగా నటించింది. ఇక్కడ మరో విశేషం ఏంటంటే.. ఆ బ్యూటీ ప్రభాస్‌కు లవర్‌గా నటించింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరా అనుకుంటున్నారా? ఆమె మరెవరో కాదు.. లేడీ సూపర్ స్టార్ నయనతార.అసలు ఇప్పటి తరానికి ఒకప్పటి నయనతార యుఫోరియా గురించి తెలియదు. యూత్ ఆమె కోసం చొక్కాలు సైతం చింపుకున్నారు. అసలు నయనతారను ఒక దేవతలా చూసేవాళ్లు. అంతలా 90స్ కిడ్స్‌కు నయనతార ఒక మరిచిపోలేని జ్ఞాపకంలా మిగిలిపోయింది. ఒక్క టాలీవుడ్‌లో మాత్రమే కాదు.. సౌత్‌లోనే తిరుగులేని స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సంపాదించుకుంది.అసలు ఇప్పటి తరానికి ఒకప్పటి నయనతార యుఫోరియా గురించి తెలియదు. యూత్ ఆమె కోసం చొక్కాలు సైతం చింపుకున్నారు. అసలు నయనతారను ఒక దేవతలా చూసేవాళ్లు. అంతలా 90స్ కిడ్స్‌కు నయనతార ఒక మరిచిపోలేని జ్ఞాపకంలా మిగిలిపోయింది. ఒక్క టాలీవుడ్‌లో మాత్రమే కాదు.. సౌత్‌లోనే తిరుగులేని స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సంపాదించుకుంది. అంతెందుకు.. దక్షిణాదిలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న బ్యూటీ ఈవిడే. నిజానికి ఏజ్ పెరిగే కొద్దీ.. ఈ బ్యూటీ మరింత గ్లామర్‌గా కుర్ర హీరోయిన్‌లకు ఏమాత్రం తీసిపోని రేంజ్‌లో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఒక్కో సినిమాకు అక్షరాల రూ.10 కోట్ల వరకు తీసుకుంటుందని చెన్నై టాక్. అంతేకాదు లేడీ ఓరియెంటెడ్ సినిమాలంటే.. నయనతార వన్ ఆఫ్ ది ఆప్షన్‌లా మిగిలిపోయింది.అంతెందుకు.. దక్షిణాదిలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న బ్యూటీ ఈవిడే. నిజానికి ఏజ్ పెరిగే కొద్దీ.. ఈ బ్యూటీ మరింత గ్లామర్‌గా కుర్ర హీరోయిన్‌లకు ఏమాత్రం తీసిపోని రేంజ్‌లో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఒక్కో సినిమాకు అక్షరాల రూ.10 కోట్ల వరకు తీసుకుంటుందని చెన్నై టాక్. అంతేకాదు లేడీ ఓరియెంటెడ్ సినిమాలంటే.. నయనతార వన్ ఆఫ్ ది ఆప్షన్‌లా మిగిలిపోయింది. ఇక ఈ బ్యూటీ.. తెలుగులో లక్ష్మీ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు కొడుతూ ఇండస్ట్రీలో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా నిలిచిపోయింది. ఇక ఈ బ్యూటీ చిరంజీవితో ఇప్పటివరకు రెండు సినిమాల్లో మెరిసింది.ఇక ఈ బ్యూటీ.. తెలుగులో లక్ష్మీ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు కొడుతూ ఇండస్ట్రీలో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా నిలిచిపోయింది. ఇక ఈ బ్యూటీ చిరంజీవితో ఇప్పటివరకు రెండు సినిమాల్లో మెరిసింది. సైరా నర్సింహారెడ్డి సినిమాలో చిరంజీవికి భార్యగా నటించిన ఈ బ్యూటీ.. గాడ్ ఫాదర్‌లో అదే మెగాస్టార్‌కు చెల్లెలిగా కూడా నటించింది. మరోవైపు ఇప్పుడు అనీల్ రావిపూడితో చిరు చేయబోతున్నా సినిమాలో కూడా నయనతార హీరోయిన్‌గా నటించబోతున్నట్లు ఇన్ సైడ్ టాక్.సైరా నర్సింహారెడ్డి సినిమాలో చిరంజీవికి భార్యగా నటించిన ఈ బ్యూటీ.. గాడ్ ఫాదర్‌లో అదే మెగాస్టార్‌కు చెల్లెలిగా కూడా నటించింది. మరోవైపు ఇప్పుడు అనీల్ రావిపూడితో చిరు చేయబోతున్నా సినిమాలో కూడా నయనతార హీరోయిన్‌గా నటించబోతున్నట్లు ఇన్ సైడ్ టాక్. ఇక నయనతార.. ప్రభాస్‌తో కలిసి యోగి సినిమాలో నటించింది. ఈ సినిమా పెద్దగా ఆడకపోయినా.. ప్రభాస్, నయనతారల ఆన్ స్క్రీన్ రొమాన్స్ ఆడియెన్స్‌ను మెస్మరైజ్ చేసింది. మళ్లీ డార్లింగ్‌తో కలిసి ఈ బ్యూటీ ఎప్పుడు నటిస్తుందా అని.. సినీ లవర్స్ కూడా అనుకుంటున్నారు. అలా.. ఈ బ్యూటీ చిరంజీవికి చెల్లెలిగా, ప్రభాస్‌కు లవర్‌గా, పెళ్లి చేసుకోని భార్యగా నటించింది.ఇక నయనతార.. ప్రభాస్‌తో కలిసి యోగి సినిమాలో నటించింది. ఈ సినిమా పెద్దగా ఆడకపోయినా.. ప్రభాస్, నయనతారల ఆన్ స్క్రీన్ రొమాన్స్ ఆడియెన్స్‌ను మెస్మరైజ్ చేసింది. మళ్లీ డార్లింగ్‌తో కలిసి ఈ బ్యూటీ ఎప్పుడు నటిస్తుందా అని.. సినీ లవర్స్ కూడా అనుకుంటున్నారు. అలా.. ఈ బ్యూటీ చిరంజీవికి చెల్లెలిగా, ప్రభాస్‌కు లవర్‌గా, పెళ్లి చేసుకోని భార్యగా నటించింది

## మా ఆస్తులని తాకట్టు పెట్టాం.. మా బాధ ఎవరికి అర్థం కాదు: రకుల్ భర్త



టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది.టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు.గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి.ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టుబడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.

## దుబాయ్‌లో తన కొడుకు బర్త్ డే వేడుకలని అట్టహాసంగా జరిపించిన పూర్ణ..



నటి పూర్ణ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తన అందంచందాలతో కొన్ని సంవత్సరాలుగా తెలుగు వారిని ఎంతగానో అలరిస్తుంది ఈ ముద్దుగుమ్మ. పూర్ణ అసలు పేరు షమ్నా కాసిం కాగా, పూర్ణని స్క్రీన్ నేమ్ గా చేసుకుంది.. కేరళకు చెందిన షమ్నా కాసిం.. పూర్ణగా వెండితెరకు పరిచయమై తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. 'మంజు పోలోరు పెన్‌కుట్టి' అనే మలయాళ సినిమా ద్వారా 2004లో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చింది పూర్ణ.. మూడేళ్ల పాటు మాలీవుడ్‌లోనే నటించి ఆ తర్వాత 2007లో శ్రీహరి హీరోగా వచ్చిన 'శ్రీ మహాలక్ష్మి' సినిమా ద్వారా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.అనంతరం తమిళ, కన్నడ సినిమాల్లోనూ నటించారు. తెలుగులో 'సీమ టపాకాయ్', 'అవును' సినిమాలు పూర్ణకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. అయితే, పూర్ణ హీరోయిన్‌గా మాత్రమే కాకుండా తెలుగులో సపోర్టింగ్ రోల్స్ కూడా చేశారు. ఈ మధ్య కాలంలో 'దృశ్యం 2', 'అఖండ', 'తీస్ మార్ ఖాన్', 'దసరా' సినిమాల్లో పూర్ణ కనిపించి మెప్పించారు. మరోపక్క స్మాల్ స్క్రీన్‌పై కూడా జడ్జిగా వ్యవహరించి సందడి చేసింది. 2023లో పూర్ణ వివాహం చేసుకోగా, ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆమె దుబాయ్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించారు.పూర్ణ అలియాస్ షమ్నా ఖాసీం దుబాయ్ కి చెందిన బిజినెస్ మెన్ ని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా పూర్ణ కొడుకు హమదన్ అసిఫ్ అలీ రెండో పుట్టిన రోజు వేడుకలను గ్రాండ్ గా దుబాయ్ లో నిర్వహించారు. పూర్ణ ఈ ఈవెంట్ కి సంబంధించి పలు ఫొటోలు తన సోషల్ మీడియాలో షేర్ చేయగా, ఇప్పుడు ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పూర్ణ కొడుకు అచ్చం తల్లి మాదిరిగానే ఉన్నాడని, బర్త్ డే సెలబ్రేషన్స్ అదిరిపోయాయని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. భర్త అనుమతితో వివాహం అనంతరం కూడా పూర్ణ కెరీర్ కొనసాగిస్తున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339